



విని అనేక మంది అన్య జనులు ప్రభువును అంగీకరించారు. మూడవ రోజున రెవ.డా॥గంటా సుమంత్‌కుమార్ 36 వ జన్మదినోత్సవం సందర్భంగా దాదాపు మూడువందల గ్రామాల క్రైస్తవ నాయకులు, సంఘ నాయకులు, సంఘ కాపరులు అంతా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, పూల దండలతో సుమంత్‌ను ఘనంగా సత్కరించారు. ఆ తరువాత కరుణామయుడు సినిమాలో యేసు క్రీస్తు పాత్ర పోషించిన డా॥ విజయ్ చందర్ సాక్ష్యం చెప్పారు.

ఆఖరి ప్రసంగంగా ఇవాంజలిస్ట్ సుజాన్ ఆత్మీయ ప్రసంగం చేసారు. వారి ప్రార్థనల ద్వారా వేలాది ప్రజలు స్వస్థత పొందారు. ఈ మూడు దినాలు వందలాది ప్రజలు అందరి ఎదుట తమ సాక్ష్యాన్ని పంచుకున్నారు.

ఈ మూడు దినాల సువార్త సభలలో 29,024 మంది నూతనంగా ప్రభువును తెలుసుకున్నారు. వారి రక్షణ తీర్మానాల ద్వారా వారి నిశ్చయతను తెలిపారు.

ఇవాం॥ గూడపాటి ఐజక్ వరప్రసాద్, పాస్టర్ జాషువా జ్యోతి (మన్నా చర్చి, కైకలూరు) ద్వారా 100 మంది క్వయిర్ వారు ఈ సభలలో ప్రభువ మహిమార్థం వినిపించిన అద్భుతమైన ఆర్కెస్ట్రా పాటలు అందరినీ అలరించాయి. బ్రదర్ సింగ్, శ్రీమతి విమలా సింగ్ ప్రత్యేక పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.



















